ఈనాడు

THE HEART AND SOUL OF ANDHRA PRADESH

**Friday, June 25th, 2010**

# సైకిళ్లపై సాహస యాత్ర

బెంగళూరు, జూన్ 24 (న్యూస్‌టుడే): నగరానికి చెందిన జైన్ విశ్వవిద్యాలయానికి చెందిన 12 మంది ఎన్‌సిసి విద్యార్థులు సైకిళ్లపై సాహసయాత్రకు బయలుదేరారు. గురువారం ఉదయం ఇక్కడ ఏర్పాటైన కార్యక్రమంలో కర్ణాటక బెటాలియన్ ఎన్‌సిసి విభానికి చెందిన లెఫ్ట్‌నెంట్ కల్నల్ నిలేష్ కర్ల సాహస యాత్రను ప్రారంభించారు. బెంగళూరు నుంచి కొడగు జిల్లాలోని విరాజ్‌పేట వరకు సాహస యాత్ర కొనసాగుతుంది. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో జాగృతి, సాహస మనోభావం, ఎన్‌సిసిలో చేరేందుకు యువతను ప్రోత్సహించే లక్ష్యంతో సాహస యాత్రను చేపట్టారు.



**సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న నిలేష్ కరల్లా**